# EXPERIMENT – 1

# OXYGEN HELPS FOR BURNING

**ఉద్దేశ్యము :** పదార్థాలు మండడానికి ఆక్సిజన్ వాయువు దోహదపడుతుందని నిరూపించుట.

**కావలసినవి :** స్పిరిట్ బర్నర్, అగ్గి పెట్టె, టెస్ట్ ట్యూబ్, టాంగ్స్, పొటాషియం పర్మాంగనేట్ స్ఫటికాలు, అగరుబత్తి.

**సిద్ధాంతం :** పొటాషియం పర్మాంగనేటును వేడి చేస్తే ఆక్సిజన్ వాయువు విడుదల అవుతుంది. ఆక్సిజన్ వాయువు నిప్పు ఉన్న పుల్లను మండిస్తుంది.



**విధానము :**

1. అగరుబత్తిని వెలిగించి కొద్ది సేపు మండనిచ్చి మంటను ఆర్పాలి. నిప్పు ఉండేలా చూడాలి.
2. స్పిరిట్ బర్నర్‌ను వెలిగించాలి.
3. టెస్ట్ ట్యూబ్ నందు పొటాషియం పర్మాంగనేటును కొద్దిగా తీసుకుని, టాంగ్స్ సహాయంతో పట్టుకుని బర్నర్ పై వేడిచేయాలి.
4. వేడెక్కిన పొటాషియం పర్మాంగనేట్ నుండి వాయువు విడుదల కావడాన్ని గమనించాలి.
5. నిప్పు ఉన్న అగరుబత్తిని, టెస్ట్ ట్యూబ్ మూతి వద్ద ఉంచాలి.
6. పరిశీలనలను నమోదు చేయాలి.

ignitephysics.weebly.com

**పరిశీలనలు :**

1. నిప్పు ఉన్న అగరుబత్తి కాంతివంతంగా వెలగడాన్ని గమనించడం జరిగినది.
2. పొటాషియం పర్మాంగనేట్ నుండి విడుదలైన ఆక్సిజన్ వాయువు మండడానికి తోడ్పడినదని అర్థమవుతుంది.

**జాగ్రత్తలు :**

- ఒక చేత్తో టెస్ట్ ట్యూబ్‌ను, మరో చేత్తో అగరుబత్తిని పట్టుకోవాలి మరియు పరిశీలనలు చేయాలి. జాగ్రత్త అవసరం.
- వాయువు వెలువడేటపుడు గమనించి అగరుబత్తిని ఉంచాలి.
- వేడి చేసేటపుడు ఒక్కోసారి టెస్ట్ ట్యూబ్ పగిలే ప్రమాదం ఉంది. జాగ్రత్త అవసరం.

**ఫలితము :** పదార్థాలు మండడానికి ఆక్సిజన్ వాయువు దోహదపడుతుందని నిరూపించబడినది.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com